మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 12 నవంబరు 2024 పేజీలు 8

# భూగర్భ జల స్థాయిలను పెంపొందించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** : ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భ జల స్థాయిలను పెంపొం దించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు సోమవారం నారాయణపేట జిల్లాలోని కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో భూగర్భజలాల సుస్థిరత కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వర్షపు నీటి సేకరణ మరియు నీటిసంరక్షణ పద్ధతులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సదస్సులో జిల్లాలోని (1) భూగర్భ జలాల వివరములు (2) భూగర్భ జలాల లభ్యత, వినియోగం మరియు వర్గీకరణ (3) జల్ సంచయ్ జన్ భగీదారి ప్రోగ్రామ్ యొక్క లక్ష్యాలు (4) గ్రామీణ %డ% పట్టణ ప్రాంతాలలో వర్షపు నీటి సేకరణ (5) నీటి సంరక్షణ నిర్మాణాలు- నిర్వహణను ప్రదర్శించిన పోస్టర్లను కలెక్టర్ తిలకించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి సంరక్షణను ప్రోత్సహించడం ద్వారా వాతావరణ స్థితిస్థాపకత మెరుగుదల అవుతుందన్నారు. నీటి రీఛార్జ్ మెరుగుపరచడం, భూగర్భ జలాల పునరుద్ధరణను పెంపొందించడానికి సమిష్టి కృషి అవసరం అన్నారు. జల్ శక్తి అభియాన్ కింద జల్‌సంచయ్ జన్ భగీదారి ద్వారా క్యాచ్ ది రెయిన్ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశాన్ని కలెక్టర్ వివరించారు. జల్‌సంచయ్ జన్ భగీదారి రెయిన్వాటర్ హార్వెస్టింగ్ జలాశయ, రీఛార్జ్,ఎల్బోర్‌వెల్ రీఛార్జ్ మొదలైన వాటి ద్వారా చెక్‌డ్యామ్‌లు, పెర్కోలేషన్ ట్యాంకులు, రీఛార్జ్ వెల్స్ నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుందనీ సహజ వనరులైన భూగర్భజలాలను పెంపొందించుకోవాలని, భూగర్భ జలాలను సంరక్షించాలని ఆమె తెలిపారు. సదస్సులో భూగర్భజల అధికారి రమాదేవి మాట్లాడుతూ జిల్లాలోని భూగర్భజలాల లభ్యత, వినియోగం, మండలాల వారిగా వర్గీకరణను, నీటి ప్రాముఖ్యతను తెలియజేశారు. వ్యవసాయానికి భూగర్భజల వనరులపై ప్రధానంగా ఆధారపడటం తగ్గించు కోవాలని పరిమితంగా వినియోగించుకోవాలని సూచించారు. నీటిని సృష్టించలేము కాని సంరక్షించుకోగలం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఇష్టారాజ్యంగా భూగర్భజలాల్ని వెలికితీయడం కాకుండా వాన నీటిని సాధ్యమైనంత వరకు ఎక్కువగా లోపలి ఇంకింప చేసే విషయాలపై దృష్టి పెట్టాలని నీటి సంరక్షణ మనఅందరి సామాజిక బాధ్యత అన్నారు. గ్రామీణ %డ% పట్టాణ ప్రాంతాలలో వర్షపు నీటి సేకరన, సంరక్షణ పద్ధతులను తెలియజేశారు డిఆర్డిఓమొగులప్పమాట్లాడుతూ కమ్యూనిటీ భాగస్వామ్యంతో ప్రతి నీటిబొట్టును సంరక్షిం చుకోవాలని, జల్ సంచయ్ జన్ భగీదారి కార్యక్రమాన్ని మండలములలో అమలు చేయాలని సూచిం చారు. డిఆర్డిఓ ఈసీ జల్ సంచయ్ జన్ భగీదారిగురించి రీఛార్జ్ స్ట్రక్చర్ డేటా అప్‌డేషన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ, జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ టెక్నికల్ అసిస్టెం ట్లకు జల సంరక్షణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, భూగర్భ జల శాఖ జియాలజిస్ట్ లు నరేష్, లావణ్య, ధీరజ్ కుమార్, చైతన్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## - కోయిల్ సాగర్ ప్రాజెక్టులో. దేవరకద్ర పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లలు విడుదల - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్** : మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకంపై దృష్టి సాధించినట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టులో మత్స్యశాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి 3 లక్షల 88 వేల చేప పిల్లను వదిలారు మరియు దేవరకద్ర పెద్ద చెరువులో కూడా ఉచిత చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలోని చెరువులలో ఉచితంగా చేపలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి వారి జీవితాలను వెలుగులు నింపాలనేదే రాష్ట్రప్రభుత్వం ఆశయమన్నారు. చేప పిల్లలను పెంచి వాటి ఉపాధిని పొందాలన్నారు. బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు వరి కొనుగోలు కేంద్రాలపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలాధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టీసీ వర్మ .ఫరూక్ అల్లి.టీసీ శ్రీనివాసులు.బుచ్చన్న. వెంకట్రములు కోయిల్ సాగర్ వెంకటేష్, చందు గౌడ్, గోపాల్, చంద్రమౌళి, మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు.ఇవో సీతా నాయక్. మత్స్య శాఖ జిల్లా ఎడి రాధా రోహిణీ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరక్షరాస్తులను అక్షరాస్యులుగా తీర్చిదిచ్చేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నిరక్షరాస్యతను తగ్గించడంతో పాటు ఆధునిక సాంకేతిక అక్షరాస్యత దిశగా ప్రజలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక రూపొందించిన 'న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం' (ఎన్ఐఎల్పీ-ఉల్లాస్) కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవా రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమ అమలు పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో 27,174 మంది నిరక్షరాస్యులను మొదటి దశలో గుర్తించడం జరిగిందని ఆయన తెలిపా రు. అందులో 10870 మంది పురుషులు 16304 మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారని, వారం దరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో చదువురాని వారికి కనీస విద్యాబు ద్ధులు నేర్పించడం, మారుతున్న కాలానికనుగుణంగా మార్పులు తీసుకురావాలన్నది ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. చదువు చెప్పేందుకు వాలంటీర్ల ఎంపిక, తదితర వాటిపై ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి చదివే పిల్లలు వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి అక్షరాలు నేర్పేలా ప్రోత్సహిస్తారని, మాధ్యమి ఎక, డిగ్రీ, పీజీ విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు, తదిత రులు నిరక్షరాస్యులకు విద్య నేర్పించేలా నియమించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సాయంత్రం వేళ, ఆదివారాలు, సెలవుల రోజుల్లో గ్రామాల్లో, వార్డుల పరిధిలోని గ్రామపంచాయతీ, రైతువేదిక, అంగన్వాడీ కేంద్రాలు, యువజన, వివిధ సంఘ భవనాలు, పాఠశాలలు తదితర చోట్లలో బోధిస్తారని,వీరికి ప్రత్యేకం గా శిక్షణ ఇవ్వనున్నారని, ప్రభుత్వమే అవసరమైన పాఠ్య, రాత పుస్తకాలు, పెన్నులు తదితర సామగ్రిని సరఫరా చేయనుందని తెలిపారు. నిర్వహణను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించ నున్నారు. వాలంటీర్లు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా ప్రశంసా ధ్రువపత్రాలను అందజేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి లక్ష్యాలను ఎంచుకోండి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మంచి లక్ష్యాలను ఎంచుకోండి అప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతా మని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని పురస్కరించుకొని ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులనులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు బాగుండాలంటే చదువు తో పాటు ఏదైనా ఒక స్కిల్స్‌లో నైపుణ్యం సాధించాలని ఆయన సూచించారు. మహబూబ్‌నగర్‌జిల్లాను ఎడ్యుకేష నల్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే పాలమూరు యూనివర్సిటీ లో నూతనంగా ఇంజనీరింగ్, లా కళాశాల అనుమతి తీసుకొని రావడం జరిగిందని, మన మహబూబ్‌నగర్ విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశం అని, ఇంజనీరింగ్ చదవాలనే వారు పాలమూరు యూనివర్సిటీలో నూతనంగా ప్రారంభించను న్న ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో అధిక సంఖ్యలో సీట్లు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కృష్ణయ్య యాదవ్, ఎస్సి సెల్ చైర్మన్ సాయి బాబా, అజ్మత్‌అలి, నిర్వాహకులు ఫయాజ్, ఫకృద్దిన్ ఖురేషీ, మహ్మద్ ఫైసల్, జహీర్ అహ్మద్, మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట పట్టణంలో ధ్యాన అహింసాధర్మ ప్రచార ర్యాలీ



**కొత్తకోట మేజర్‌న్యూస్:** పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో ధ్యాన అహింసాధర్మ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ధ్యాన కొత్త బంగారులోకం పిరమిడ్ కేంద్రం, శ్రీ హనుమ పిరమిడ్ ధ్యాన శక్తి మహా క్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో ఏర్పాటు చేసిన ధ్యాన, అహింసాధర్మ ప్రచార ర్యాలీ కార్యక్రమాన్ని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ధ్యానం చేయాలని, మనశ్శాంతితో జీవించాలని, ఆనందంగా జీవించాలని, అదేవిధంగా ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని, ఏ జీవిని చంపరాదని తన జీవితమంతా ధ్యాన ప్రచారానికి, అహింసా ధర్మ ప్రచారానికి అంకితం చేసి ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ప్రేరణగా నిలిచిన బ్రహ్మర్షి పితామహ మహా పత్రీజీ పుట్టినరోజుని పురస్కరించుకొని కొత్తకోట పట్టణంలో మహా అద్భుతంగా కనుల పండుగగా ధ్యాన, అహింసా ధర్మ ప్రచార ర్యాలీ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి ధ్యానాభిలాషులు, శాఖాహారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, ప్రభాకరయ్య , సైదయ్య, రమేష్, రామకృష్ణ, బంగ్లా ఆంజనేయరెడ్డి తదితరులతో పాటు అధిక సంఖ్యలో ధ్యానులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి జూపల్లి రాక

**వీపనగండ్ల. మేజర్ న్యూస్.** రాష్ట్ర అబ్కారి పర్యాటక మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం వీపనగండ్ల మండలంలో పర్యటిస్తున్నట్లు సోమవారం ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. పార్టీ నాయకులు. కార్యకర్తలు. ప్రజలు మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు.

## సీఎం సహాయనిధి చెక్ అందజేత



**వెల్దండ మేజర్ న్యూస్** మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన సాయిబాబాకు మంజూరైన సీఎం సహాయ నిధి 16 వేల చెక్కును సోమవారం ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. హైదరాబాదులో ఆయన నివాసంలో అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీ.ఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటుని అందిస్తుందని ఆయన అన్నారు

## శాంతి భద్రతలే లక్ష్యం



**పాలమూరు మేజర్ న్యూస్ :** శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ డీ. జానకి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని, చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. మొత్తం 10 ఫిర్యాదుల స్వీకరించామన్నారు.

## అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి : కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** భారత రత్న, స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వము ప్రతి సంవత్సరం నవంబర్ 11న "మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ పటిష్ఠతకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరా చారి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బండ్ల రాజశేఖర్ రెడ్డి అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామంలో మైనర్ బాలిక రాజేశ్వరి మృతికి కారకుడైన ప్రధాన నిందితుడిగా ఉన్న బండ్ల రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు గద్వాల సీఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సవేశంలో సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన రాజేశ్వరి గతనెల 24న ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో నిందితుడైన రాజశేఖర్ రెడ్డిని ఆదివారం కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలో అరెస్ట్ చేశామన్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

## నివృత్తి సంగమ సుక్షేత్రంలో భక్తి ప్రవచన



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తంగిడిగి గ్రామంలోని కృష్ణ, భీమా నదుల నివృత్తి సంగమ సుక్షేత్రం శ్రీ దత్త భీమేశ్వర ఆలయంలో స్థాపన మహోత్సవం, కార్తీక మాసం పురస్కరించుకొని ఆధ్యాత్మిక జ్ఞాన సప్తహ, భక్తి ప్రవచనాల కార్యక్రమం నిర్వహించారు . సోమవారం రాత్రి కొత్తకోట సిద్ధార్థ రెడ్డి భక్తి ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సోమశేఖర్ గౌడ్, నల్లె నర్సప్ప, రాకేష్, నర్సింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరచింతలో మెగా ఉచిత వైద్య శిబిరం

**అమరచింత, మేజర్ న్యూస్:** స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అమరచింతలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జనరిక్ మెడికల్ నిర్వాకులు తిరుమల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అన్ని జబ్బులకు సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్యులచే ఈ వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి, ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు జనరల్ సర్జన్, కంటి వైద్య పరీక్షలు, చిన్నపిల్లల డాక్టర్లు, దంత వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ సంబంధించిన డాక్టర్లు, జనరల్ మెడిసిన్ బిపి, షుగర్ కు సంబంధించిన డాక్టర్లచే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కావున ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని గ్రామ విద్యార్థినులు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్న ఖో ఖో క్రీడాకారిణి శశిరేఖను, జాతీయస్థాయి కరాటే క్రీడల్లో రజిత పథకం సాధించిన రుక్సానా బేగమును సోమవారం కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని క్రీడాకారిణులను, అందుకు కృషి చేసిన పిడి,బి. రూపను సన్మానించి, అభినందించారు. పాఠశాల జి హెచ్ యం వెంకటయ్య గౌడ్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నందుకు ఆయనను అభినందించి, వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ,రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, సమాజంలో గౌరవం ఉంటుందని ,క్రీడల వలన మానసిక ఉల్లాసము, శారీరక దృఢత్వం ,సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ యం ఓ విద్యాసాగర్ ,ఎస్ఓ శ్రీనివాసులు, పాఠశాల జిహెచ్‌ఎం వెంకటయ్య గౌడ్, పిడి బి.రూప ,కరాటే మాస్టర్ వెంకటేష్, జాతీయస్థాయి క్రీడాకారిణులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమనికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి10 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం ఆర్.డి.ఓ. రాంచందర్ నాయక్, ఏ.ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ రైస్ పట్టివేత





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో సుభాష్ రోడ్ లో దామరగిద్ద మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కే శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన 7.32 క్వింటాళ్ల పీడీఎస్ రైస్, యాద్గిరి రూట్లో కే చంద్రప్ప జజాపూర్ కి చెందిన వ్యక్తి 2.21 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న వాటిని టాస్కోర్స్, నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి పంచనామా అనంతరం ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో సోమవారం మౌలానా అబ్దుల్ కలాం జయంతి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కాస్మోటిక్,డైట్ చార్జీలు పెంచినందుకు ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి, ఈత చెట్లను తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో సర్వేనెంబర్ 348, 349 గల భూమిని కొందరు వ్యక్తులు భూ కబ్జా చేసి 230 ఈత చెట్లు, 60 తాటి చెట్లు తొలగించడం జరిగిందని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కల్వకుర్తి మండల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై వివేక్ కు వినతిపత్రం అందజేశారు. వృత్తిపై జీవనం సాగిస్తున్న గీత కార్మికుల పొట్ట కొట్టే విధంగా వ్యవహరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు, వినతి ఇచ్చిన వారిలో తర్నికల్ గౌడ సంఘం అధ్యక్షులు బలుమురు పరుశురాములు గౌడ్, కల్వకుర్తి మండల జర్నల్ సెకరేట్రి తాళ్ల సురేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గదామోని చెన్న గౌడ్, బల్మూర్ ప్రశాంత్ గౌడ్, కొండేటి వెంకటయ్య గౌడ్, కొండేటి జాంగిర్ గౌడ్, రాములు గౌడ్, కోడిపర్తి నవీన్ గౌడ్, కొంక అరవింద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గణేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ధన్వాడ జూనియర్ కళాశాల నందు జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభని వెలికితీసేందుకు కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా నిర్వహిస్తాం అన్నారు. పోటీల్లో విజేతల గ్రూప్ లకి మెడల్స్ ప్రధానం ఉంటుంది అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి అలీ



**వెల్దండ. మేజర్ న్యూస్.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగనన సర్వే కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని గుండాల .చెదురుపల్లి. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి శ్రీ కాజా నజీమ్ అలీ. స్థానిక. పరిశీలించి ఎనిమినేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎనిమినేటర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. సత్యపాల్ రెడ్డి. ఏ.పీ.వో లక్ష్మణ్ నాయక్. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించుకునేందుకు అందుబాటులో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండలం తిరుమలపూర్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని పలువురు అధికారులు, నాయకులతో కలిసి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, తిర్మలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లు మైపాల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిర్మలాపూర్ యాదయ్య, వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణ గౌడ్, సి. నర్సిములు, రైతు బంధు అధ్యక్షులు చుక్క మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, పి. నర్సిములు, మాజీ వార్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ,యాదగిరి, సి. కృష్ణ, నర్సింగరావు, నరసింహ, పి. నరేష్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ సలహాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డి రాజేష్ బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో కలిసి న్యాయ సేవల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచితన్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 76,523 కేసులను పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పేద ప్రజలకు అవసరమైన న్యాయం అందించేందుకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను జిల్లా ప్రజలు సద్వినియోగపరచుకొని ఉచిత న్యాయ సేవలు పొందాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ సబిత మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందించడం, సంక్షేమ చట్టాలు గురించి తెలియజేయడం, లోక్‌అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడం నాల్సా చట్టం యొక్క ముఖ్యఉద్దేశ్యమని ఆమె తెలిపారు చట్టం, న్యాయం దృష్టిలో ప్రతిఒక్కరూ సమానమేనన్నారు. ప్రతి ఒకరికి ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన సదస్సులు నిర్వహించామని అనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు, న్యాయ సేవల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను సద్వినియోగపరచుకోవాలి

### - మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొండమోని సత్యం



**లింగాల, మేజర్ న్యూస్:** సామాజిక న్యాయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని,ఈ సర్వే ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండమోని సత్యం కోరారు. సోమవారం లింగాలలో ఒకటవ వార్డులో కుటుంబ సర్వేను పర్యవేక్షించి ఎన్యూమేరేటర్ కు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. దీనికి సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకొని, ఎన్యూమేరేటర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానామిస్తూ వివరాలు తెలియజేయాలని సూచించారు. అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన సాగుతున్నదని, సంక్షేమ పథకాల ఫలాలు నిరుపేదల అదేవిధంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నదని అన్నారు. నిరుపేదలకు మేలు చేకూర్చే సమగ్ర సర్వేలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# అధికారులపై దాడి వెనక కేటీఆర్ హస్తం : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్



**కోస్గి మేజర్ న్యూస్:** లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్,కడా అధికారి వెంకట్ రెడ్డి పై జరిగిన దాడి వెనక బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హస్తం ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డిలు అన్నారు.సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కుట్రపూరితంగా రైతులను రెచ్చగొడుతూ అధికారులపై దాడి చేయించడం దారుణమన్నారు.ఫార్మా ఏర్పాటు వల్ల రైతుల కుటుంబాలలోని సభ్యులకు ఉద్యోగులతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు.ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గన్నీ అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తు ఫార్మా కంపెనీలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ఇబ్బందులు ఉన్న వారు అధికారులకు సమస్యను వివరించాలే తప్ప అధికారులపై దాడులు సరి కావని అన్నారు.ఫార్మా కంపెనీలను అడ్డుకోవడం అభివృద్ధిని అడ్డుకోవడమేనని అన్నారు.ప్రజాభిప్రాయ సేకరణకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ ఇతర అధికారులపై జరిగిన దాడిని కోస్గి మండల పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీసీ వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, నాయకులు అన్న కిష్టప్ప, హరికుమార్, నాగులపల్లి నరేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,మాసుల నర్సిములు, కౌన్సిలర్లు భానునాయక్, మాస్టర్ శ్రీనివాస్, బాలరాజు, కోటగడ్డ వెంకటయ్య, శివప్రసాద్ తివారి, సోమశేఖర్, వెంకట్ రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మణికంఠ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అమ్మాయిలను రక్షిద్దాం అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతిఒక్కరూ చదువుకునే విధంగా చుడాలని జెండర్ స్పెషలిస్ట్ అనిత అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 121, 181, 100 గురించి తెలియజేశారు. బాల్యవివాహాలు అరికట్టాలని, సోషల్ మీడియా దుష్ప్రభావాలు తెలియజేశారు కళశాల ప్రిన్సిపాల్ ఎండీ.అన్సారీ(తక్కి) మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ఆవశ్యకత, అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత జీవితాన్ని ఏర్పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ నరసింహా, అంజనేయులు, మంజుల, శోభరాణి మరియు కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం
12 నవంబరు 2024

## గెస్టు లెక్చరర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

### - గెస్టు లెక్చరర్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆయిల్ సదానందం గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ గెస్ట్ లెక్చరర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ విద్యా కమీషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ కు హైకోర్టు ఆర్డర్ కాపిని అందజేశారు. ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడు మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదులను పరిశీలించిన డిఎస్పీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందే విధంగా చూడడం జరుగుతోందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్‌కి, పై ఆఫీసులకి వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని డీఎస్పీ తెలిపారు.

## ఉపాధ్యాయుల సంక్షేమం పిఆర్‌టియుకే సాధ్యం : జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సంక్షేమం పిఆర్‌టియుకే సాధ్యమని ఆ సంఘంజిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం నూతనంగా విధులులలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి అవసరం అయినా సర్వీస్ పుస్తకాలు నారాయణ పేట మండల వనరుల కేంద్రంలో అందచేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తూఉన్న అన్ని సౌకర్యాలు కేవలం పిఆర్‌టియు ద్వారా సాధించినవే అన్నారు. ఈ సందర్బంగా నూతనంగా సర్వీస్‌లో చేరిన సందర్బంగా వారికి అవసరం అయినా సహాయం కోసం ఎల్లప్పుడూ సంఘం ముందు ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమం సంఘం మండలం అధ్యక్షులు రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్దన్, పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయ బృందం పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలనీ అన్నారు, వారు మీ సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల కృష్ణ, నర్సింగ్ రావు, నాగేష్, నూతన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ధాన్యం సెంటర్ల ఏర్పాటుపై అధికారులతో సమావేశం

**కోస్గి మేజర్ న్యూస్:**వరి కోనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ శాఖ అధికారులతో సింగిల్ విండో అధ్యక్షుడు తూము భీమ్‌రెడ్డి సమీక్షసమావేశం నిర్వహించారు. సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటులో భాగంగా కోస్గి మండల వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండ, గతంలో మాదిరిగా ఈసారి కూడా రైతులకు టోకెన్లు ఇవ్వగలరని రైతుల తరఫున మండల వ్యవసాయ అధికారులను కోరారు. రైతులు సంబంధిత సెంటర్ల దగ్గరకు వరి ధాన్యాన్ని తీసుకువస్తేనే తేమ శాతాన్ని, తాలు చూసిన తర్వాతనే టోకెన్లు ఇస్తామని, ధాన్యం సెంటర్ల దగ్గరకు తీసుకురాకుంటే టోకెన్లు ఇవ్వలేమని అన్నారు. దీనిపై సింగిల్ విండో చైర్మెన్ భీంరెడ్డి రైతుల సమస్యల పై అధికారులతో చర్చించారు అందుకు అధి కారులు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గత సీజన్ మాదిరిగా నేటినుండి రైతులుగోనే సంచులు తీసుకెళ్లి, ధాన్యం తీసుకురావాలని ఆయన సూచించారు.

# ఆంధ్ర ప్రాంత ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలి

### - బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా 11 ఏళ్లుగా తెలంగాణ లో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధికారికంగా కేటాయించబడినప్పటికీ కొంతమంది ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఇంకా మహబూబ్‌నగర్ జిల్లాలోనే కొనసాగుతున్నారని,వారిని తక్షణమే రిలీవ్ చేయాలని కోరుతూ సోమవారం బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయి కి జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కె.రామచంద్ర (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్), కె. వేణుగోపాల్ (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్), కె.వెంకటేశులు (అనంతపురం ఆంధ్ర ప్రదేశ్), కె సూర్యనారాయణ (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్) ఆర్.నర్సింహ (నల్గొండ తెలంగాణ)లను మహబూబ్‌నగర్ జిల్లా నుండి అధికారికంగా రిలీవ్ చేసి, ఆంధ్రప్రదేశ్‌లోని వారి సంబంధిత అధికారులకు నివేదించమని ఆదేశించినప్పటికీ, కొంతమంది అధికారులు రిలీవింగ్ ప్రక్రియను ఆలస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కానిస్టేబుళ్ల కొనసాగింపు తెలంగాణ రాష్ట్ర సిబ్బందికి సరైన ఉపాధి మరియు సీనియారిటీ ప్రయోజనాలకు ఆటంకం కలిగించిందన్నారు.బాధిత తెలంగాణ ఉద్యోగులు లేవనెత్తిన అభ్యంతరాలను విస్మరించి, స్థానిక అభ్యర్థులను పట్టించుకోకుండా సంబంధిత కానిస్టేబుళ్లకు అనుకూలమైన స్థానాలు, సీనియారిటీని అధికారులు కేటాయించారని ఆరోపించారు. జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి మరియు జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి గార్లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ ఏడాది అక్టోబర్ 22న ఆంధ్ర ఉద్యోగులు వేసిన రిట్ పిటిషన్ ఏడబ్ల్యూపీ (టీఆర్) నం. 216 ఆఫ్ 2017 ను కొట్టివేసిందని, కానిస్టేబుళ్ల కేటాయింపును కోర్టు సమర్థించిందని తెలిపారు. 2013 జనవరి 10 నాటి ప్రొసీడింగ్స్ ప్రకారం సంబంధిత స్థానిక జిల్లాలు, ఆంధ్ర విభజనతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని, వారు తెలంగాణలో న్యాయబద్ధంగా ఉండలేరని, ఆంధ్రప్రదేశ్‌లోని వారికి కేటాయించిన జిల్లాలకు తక్షణమే తరలించాలని ఆదేశించిందని తెలిపారు. ఇతర ప్రాంతాల కానిస్టేబుళ్లను మహబూబ్‌నగర్ జిల్లా నుండి తక్షణమే రిలీవ్ చేయాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని చీఫ్ సెక్రటరీతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, రమేష్ సాగర్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఇంచార్జి సంతోష్ రాథోడ్ పాల్గొన్నారు.

## విద్యారంగంలో కలాం సేవలు అభినందనీయం : రషీద్ అహ్మద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత రత్న, స్వతంత్రసమర యోధులు, భారత దేశ తొలి విద్య శాఖ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యరంగానికి చేసిన సేవలు మార్వాలేనివని జిల్లా మైనారిటీ శాఖ అధికారి ఎంఏ రషీద్ అన్నారు జిల్లాలోని మైనారిటి జానియర్ కళాశాల యందు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి రషీద్, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి సుదర్శన్ రావు జాతీయ విద్యాది నోత్సవాన్ని పురస్కరిం చుకుని మొదటి జాతీయ వీధ్యాశాఖ మంత్రిగా పని చేసిన మౌలాన అబుల్కలాం ఆజాద్ సేవలను కొనియాదారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మైనారిటి సొసైటి కల్పించిన అవకాశాలను వినియోగిం చుకొని ఉన్నత విద్యా వంతులుగా ఎదగాలని, అదే విధంగా చెస్ పోటిలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన అభితత్వర్ మా జిల్లా స్థాయిలో ఖోఖో లో ప్రతిభ కనబర్చిన నవీన్ లను అభినందించి సన్మా నించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వరాచారిని మరియు వారి అధ్యాపక బృందాన్ని అభినందించడం జరిగింది . అదేవిధంగా మైనా రిటి వెల్ఫేర్డేని పురస్కారించుకోని కళాశాలలో ఆటల పోటీలను నిర్వహిం చడం జరిగింది. గెలుపొందిన వారికి బహలమతులను ప్రధానం చేయడం జరిగిం ది.ఈ సమావేశంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలపై అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

### - రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు ఎండి అంజాద్ అలీ



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల పరిధిలో గల రామన్ పాడు గ్రామానికి చెందిన రేషన్ షాపుకు సంబంధించిన 50 క్వింటాళ్ల బియ్యానికి గాను, ప్రతినెల 35 క్వింటాళ్ల బియ్యం ఆరు సంవత్సరాల నుంచి ఈ విధంగా రేషన్ షాప్ కు రావడంతో గ్రామంలో రేషన్ కార్డ్ లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి ఈ విధంగా బియ్యం కోట ఎందుకు తక్కువ వస్తుందని ఈరోజు వనపర్తి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌కు టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అంజాద్ అలీ వినతి పత్రం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డిఓకి ఎమ్మార్వోకి ఫార్వర్డ్ చేయడం జరిగింది. అదేవిదంగా మధునాపురం నుంచి రామన్పాడ్ ప్రాజెక్టు మీదుగా ఆత్మకూరు పట్టణ కేంద్రం వరకు బీటీ రోడ్డు వేయాలని ఇట్టి రోడ్డు గుంతలతో కంకర తేలి వివిధ గ్రామాల ప్రజలు, వాహనదారులు, డ్యాం సందర్శకులు, రైతులు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. కావున ఇట్టి విషయాలను దృష్టిలో పెట్టుకొని సంబంధించిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు మరియు ఆర్ డబ్ల్యు అధికారులను ఆదేశించి మా యొక్క రవాణా సౌకర్యం మెరుగుపరచగలరని అదనపు కలెక్టర్ ని టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అంజద్ అలీ కోరగా వారు వెంబడే సంబంధించిన శాఖ అధికారులకు ఫార్వర్డ్ చేయడం జరిగింది.

## మైనార్టీ గురుకుల బాలికల కళాశాలలో ఘనంగా అబుల్ కలాం జయంతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మౌలానా అబుల్ కలాం జయంతిని సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. డిఎండబ్ల్యుఓ శంకరాచారి ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా అబుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగానికి ఎన్నో సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మైనార్టీ గురుకుల ఆర్డబ్ల్యుసి బహుద్దిన్, అకాడమిక్ కోఆర్డినేటర్ జహీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 51 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి : కేసు నమోదు ఎస్సై బి నరేష్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆలేరు గ్రామానికి చెందిన బీరగాళ్ల రాము ,పుష్పలత భార్యాభర్తలు ఇద్దరు ఈనెల 10న తన ద్విచక్ర వాహనంపై నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి సొంత పనిపై వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా మండల పరిధిలోని కమ్మరెడ్డి పల్లి గ్రామ గేటు దగ్గర ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో రాము ,పుష్పలతలకు తీవ్ర గాయాలు అయ్యి పుష్పల అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన రాము చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలు మరిది బీరగాళ్ల మల్లయ్య సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## సామజిక బాధ్యత.. ఆర్థిక చేయూత



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సామజిక బాధ్యత స్వచ్చంద సేవ సంస్థ నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత అందించి అండగా నిలబడింది. గద్వాల మండల పరిధిలోని చేనుగొనిపల్లి గ్రామానికి చెందిన వెంకటస్వామి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏడాది క్రితం పక్షవాతం కారణంగా రెండు కాళ్లు పూర్తిగా పడిపోయాయి. దీంతో మంచానికి పరిమితం అయ్యాడు. భార్య దినసరి కూలిగా పనిచేస్తు కుటుంబాన్ని పోషిస్తుంది. శరీరంలో ఇన్ఫెక్షన్ నడుము నుంచి పై భాగానికి వెళ్లకుండా చికిత్స కోసం చాలా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఇందుకై ఆర్థిక సహాయం అందించవలసిందిగా సామజిక బాధ్యత టీంను కోరారు. దీనితో వెంటనే స్పందించిన సామజిక బాధ్యత టీం.. చేనుగొనిపల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చులకై తమ టీమ్ తరపున రూ.40500 ఆర్థిక సహాయం అంతజేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు మురళి, సంజీవ్, నగేష్, ఖాజా, వెంకట్రాముడు, అయ్యన్న, అశోక్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సర్వే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతుంది సోమవారం మండల పరిధిలోని దన్ సింగ్ తండాలో సర్వే నిర్వహిస్తున్నారు దాదాపు 15 మంది ఎన్యు మరేటర్లుసర్వే చేపట్టారు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సర్వే చేపట్టాలని పంచాయత్ సెక్రటరీ బాలరాజు తెలిపారు

# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు మున్నభాష ఆదేశానుసారం జిల్లా సెక్రెటరీ ఇమాముద్దీన్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ ఆధ్వర్యంలో రాజీవ్ మార్గలో ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం మోమిన్ మహల్లాలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్లో పిల్లలతో కలిసి అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థినులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. జిల్లా సెక్రెటరీ ఇమాముద్దీన్, మండల అధ్యక్షులు ఎండి రఫీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్క కుల నాయకున్ని ఆ కులం వారు ఎంతో గౌరవించి ఆ నాయకుల వర్ధంతులు జయంతులు ఘనంగా చేస్తూ ఉంటే.. ముస్లిం సామాజిక వర్గ నాయకులు మాత్రం ముస్లిం సామాజిక వర్గమే లేనట్లు మరచిపోయి పరాయి నాయకుల వెంట పరుగులు తీస్తున్నారన్నారు. ఇలా ప్రవర్తిస్తున్నందుకు ముస్లిం సామాజిక వర్గమే సిగ్గుపడాలన్నారు. సోషల్ మీడియాలో ఘోరంగా అవమానిస్తు పోస్టులు పెడుతునలన్నా.. మన పెద్ద పెద్ద నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారన్నారు. అదే వేరే కులాన్ని ఒక్క మాట ఎవరైనా అంటే ఆ కులమంతా ఒక్కటై అన్నవారి తోలు తీస్తారన్నారు. ముస్లిం సామాజిక వర్గంలో ఐక్యతలోపించిందన్నారు. ముస్లిం సామాజిక వర్గం మేలుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. మన కులం ఐక్యత వర్ధిల్లాలి, మనమంతా ఒక్కటే అని చాటి చెప్పాలన్నారు. ప్రభుత్వాలు కూడా ఇంత పెద్ద నాయకుని వర్ధంతి గాని.. జయంతి గాని అధికారికంగా చేయాలని ఎంఐఎం పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం ఫారుక్ పాషా, ఎస్.కె సైజాద్, ఆర్కే షఫీ, ఫయుమ్బేగ్, మొహమ్మద్, జుబేర్, అబ్దుల్ రహీం, జాఫర్, అంజాద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 21 సం.ల కఠిన కారాగార జైలు శిక్ష : డీ.యస్.పి నల్లపు లింగయ్య

**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో ఒక అమ్మాయి ఇంటర్మీడియట్ చదువుతుండగా కడుపునొప్పి వస్తుంది అని తెలపగా మక్తల్ లోని ప్రయివేట్ హాస్పిటల్ లో చూయించగా డాక్టర్ ఆ అమ్మాయి ఏడు నెలల గర్భవతి అని తెలుపగా ఆ అమ్మాయిని వారి తల్లిదండ్రులు ఇంటికి తీసుకొని వెళ్లి విచారించగా, గుండ్ల అశోక్ %ం/శీ% గుండ్ల కుర్మన్న వయస్సు 34 సం.లు, మండల పరిధిలోని చిన్న గోప్లాపూర్ గ్రామానికి చెందిన, వ్యక్తి ఆ అమ్మాయి సెలవు రోజు పొలం దగ్గరికి వెళ్లగా అక్కడ ఎవరులేని సమయంలో నిందితుడు నువ్వు చాలా అందంగా ఉన్నావు నిన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి సంవత్సరం క్రితం బలవంతంగా అనుభవించినాడు ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించి చాలా సార్లు అనుభవించినాడు అని తెలిపింది. బలవంతంగా ఆ అమ్మాయిని బెదిరించి అత్యాచారం చేసిన గుండ్ల అశోక్ పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని 30.11.2020 న మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అట్టి ఫిర్యాదు పై అప్పటి మక్తల్ యస్.ఐ రాములు కేసు నమోదు చేయగా, అప్పటి మక్తల్ సీఐ శంకర్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ వేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్,యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు సాక్షులను కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ.యస్.ఐ బి కృష్ణయ్య గౌడ్,సి.డి.ఓ లు యం.డి కబీర్, భీమ్ రాజు లు సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విజయ శ్రీధర్, ఆకుల బాలప్ప లు వాదనలు వినిపించగా సోమవారం నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఫస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు ఇన్చార్జి అబ్దుల్ రఫీ నిందితునిపై నేరము నిరూపన అయినందున అతనికి చట్ట ప్రకారం 21 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 21,000/-రూపాయల జరిమానా విధించారు. బాధితురాలికి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పును వెలువరించారు అని డి.యస్.పి ఎన్ లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు, సిబంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను డ.యస్.పి అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై ఆర్థిక దోపిడి

### - పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి.




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** కార్మిక వర్గ చెమట చుక్కలతో పోగవుతున్న దేశ సంపదను పెట్టుబడిదారులకు దోపిడి వర్గాలకు కోట్లు దోచి పెడుతూ కార్మికుల సంక్షేమానికి తూట్లు పొడవడమే పాలకుల విధానంగా మారిందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ధ్వజమెత్తారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పారిశుధ్య సెక్యూరిటీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంఘటిత రంగం కార్మిక వర్గంపై ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది కనిస వేతనాలు లేక నిలువునా శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు అందడం లేదని అన్నారు.వనపర్తి మెడికల్ కళాశాలల్లో కార్మికులకు పని భారం పెరిగిపోతున్నదని అన్నారు. కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పండగ ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, కాంట్రాక్టు కార్మికులందరిని బేషరతుగా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల యూనియన్ నాయకులు కార్మికులు వరుణ్ వీరమ్మ భారతి నారమ్మ బుజ్జమ్మ సుధా శోభ శ్రీ గంగా మన్నెమ్మ శ్రీదేవి సుజాత ఇంద్రజ లావణ్య రాజేశ్వరి లత రాజశేఖర్ చెన్నమ్మ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన : సీఐ. శివకుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు సీఐ. శివకుమార్ అవగాహన కల్పించారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సైబర్ నేరాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సెల్ ఫోన్ల ద్వారా ఆన్లైన్ గేమ్లలో పాల్గొని అనేకమంది విద్యార్థులు, యువకులు అనేక విధాలుగా నష్టపోతున్నారని విద్యార్థులకు తెలియజేశారు. సెల్ ఫోన్ ఆన్లైన్లకు లోను కాకుండా విద్యార్థులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అపరిచితులు లేనిపోని అబద్ధాలు తెలుపుతూ అనేక మోసాలు చేయడానికి వస్తున్న వారిని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు శివకుమార్ సూచించారు. మద్యపానం సేవించి యువకులు ప్రమాదాలకు గురవుతున్నారని శివకుమార్ విచారం వ్యక్తం చేశారు. డ్రంకెన్ డ్రైవ్ చేస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని శివకుమార్ హెచ్చరించారు. అలాగే ఈ మధ్యకాలంలో మైనర్లు వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని, మైనర్ల కుటుంబాలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని శివకుమార్ విచారం వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలను నడిపినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శివకుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరచింత ఎస్సై బి. సురేష్, ఎం ఈ ఓ. భాస్కర్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు 06,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 2, కుటుంబ తగదాల ఫిర్యాదులు 2, పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు అందాయి.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి : అంబేద్కర్ యువజన సంఘం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పట్టణ కేంద్రంలో డయాలసి సెంటర్ లేని కారణంగా నియోజకవర్గం పరిధిలో ఉన్న బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడమనేది అత్యవసరమైనటువంటీ విషయమని వెంటనే దీనిని మేము స్టేట్ హెల్త్ సెక్రటరీ కి పంపంచి డయాలసిస్ సెంటర్ ఏర్పాటయ్యాలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శ్రీహరి, తేజ వర్ధన్, రామ్ చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే కమిటీ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన సన్ షైన్ స్కూల్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా లొట్టి శ్రీను ఎన్నికైనందిన సోమవారం రోజు స్థానిక సన్ షైన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎల్ ఎస్ కు అభినందనలు తెలియజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్భంగా ఎల్ ఎస్ మాట్లాడుతూ కరాటే అనేది ప్రతి మనిషి రక్షణ కై చాలా ముఖ్యామని అందుకు సన్ షైన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తూ విద్యార్థులను జిల్లా రాష్ట్ర అంతర్జాతీయ స్తాయి కరాటే పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషమని ముందు ముందు నేషనల్ పోటీల్లో పాల్గొని నారాయణపేట జిల్లాకు మంచి పేరు ప్రతిష్టను తీసుకొని రావాలని అందుకు కరాటే కోచ్ అశోక్ ను అభినందించారు. ఇక ముందు కూడా ఎవరైనా విద్యార్థులు ఏవిధమైన సహాయ సహకారాలు అందజేయడం లో తనవంతు తప్పక కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన కరాటే కోచ్ అశోక్ పాఠశాల యజమాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ నిబంధనలు సడలించాలని రైతులు ఆందోళన



**చారకొండ: మేజర్ న్యూస్ :** సీసీఐ నిబంధనలు ఎత్తివేయాలని రైతులు డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని మర్రిపల్లి సమీపంలో తిరుమల కాటన్ మిల్ వద్ద జడ్చర్ల – కోదాడ జాతీయ రహదారిపై సోమవారం రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సీసీఐ పేరుతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు తేమ శాతం బరువు విషయంలో రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. సీసీఐ ఎల్ – 1 , ఎల్ – 3 పేరుతో మిల్లులకు కఠిన నిబంధనల పేరుతో రైతులను పత్తి కొనుగోలు ఇబ్బందుదారులకు గురిచేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సిసిఐ నిబంధనలు ఎత్తివేసి రైతులకు ఎలాంటి నిబంధన లేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే భారీగా నిలిచిపోయాయి. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

## పేదలకు ఆర్థిక చేయూత సిఎం రిలీఫ్ ఫండ్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:**పేదలు అనారోగ్యం బారిన పడి వైద్యఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కొంతమేర ఆర్థికంగా ఇబ్బందినీ అదిగమించేందుకు దోహదపడుతుందని కాంగ్రెస్ నాయకులు ఎస్. రవీందర్ రెడ్డి. ట్యూషన్ వెంకటరెడ్డి. మునీగొండ గోపి అన్నారు. సోమవారం వీపనగండ్లకు చెందిన తెలుగు నక్కభగవంతుకు 39.500రూపాయలు. జుర్రు పెద్దఊశన్నకు 29500రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. మంజూరి చెక్కులను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో నాయకులు నక్క విష్ణు. సంగెం వెంకటయ్య. కావలి మహేష్.ముంతరాజు. శాంతిరెడ్డి మధుగాని బాలపిర్. వీరబాబు. వెంకటేష్ బోయ ఈశ్వర్. రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకోవాలి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** .దేవరకద్ర మండల కేంద్రంలో సోమవారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముదిరాజ్ మత్స్యకారులను బి సి డి నుంచి బిసిఏకు మార్చాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిసి శ్రీనివాస్ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు ముదిరాజ్ మత్స్యకారులను బీసీ యొక్క మార్చాలని ప్రభుత్వానికి నివేదిక అందించగలరని అదేవిధంగా గంగపుత్ర మాట ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మత్స్యకారులకు మంజూరు చేసి ఆదుకోవాలని మత్స్యకారులకు పింఛన్లు మంజూరు కూడా ఇవ్వాలని చనిపోయిన మచ్చకారులకు 10 లక్షల సహాయం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు దేవరకద్ర మచ్చ సంఘానికి అప్పగించి ఆదుకొనుట మచ్చ కారుల పిల్లలకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలి మత్స్యకారుల ప్రత్యేక ఫంక్షన్ హాల్ నిర్మించాలని దేవరకద్ర దగ్గర పెద్ద చెరువు ట్యాంక్ పునరుద్ధరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మరియు వెంకట్ రాములు వర్మ.బుచ్చన్న. పాల్గొన్నారు.

## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ సునీత



**చారకొండ, మేజర్ న్యూస్:** ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సునీత అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. మండలంలోని ప్రజలు, రైతులు ఎమైన సమస్యలుంటే నేరుగా ప్రజావాణిలో పిర్యాదు చేస్తే వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిపూటీ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, వీఎల్వే షేక్ మదర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీను. ఆర్ ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనాడు లక్ష్య విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్** రాష్ట్ర స్తాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనాడు లక్ష్య విద్యార్థులు ఎంపికైనట్లు అథ్లెటిక్స్ కోచ్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 న ఉమ్మడి జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలో అండర్ 14 బాలికల విభాగంలో హై జంప్ లో స్ఫూర్తి ప్రథమ స్థానం, 400 మీటర్లు అనూష ప్రథమ స్థానం, 600 మీటర్లు తేజస్విని ప్రథమ స్థానం, లాంగ్ జంప్ లో మాధవి ప్రథమ స్థానం, బాలుర విభాగంలో 400 మీటర్లు రఘుపతి ప్రథమ స్థానం, 100 మీటర్లు పరశు రామ్ రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వీరు ఈనెల 15 న ఖమ్మంలో జరిగే 68 వ తెలంగాణ స్కూల్ గేమ్స్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఖమ్మంలో కూడా మంచి ప్రతిభ కనపరిచి పతకాలు సాధించి మీ పాఠశాలకు, పట్టణానికి, రాష్టానికి పేరు తీసుకురావాలని సూచించారు. గత మూడు సంవత్సరాల నుండి నిరంతరం మక్తల్ క్రీడాకారులకు అథ్లెటిక్స్ విభాగంలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు చాలా మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో పాల్గొని పతకాలు సాధించినట్లు తెలిపారు. పట్టణంలోని విద్యార్థులు ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోచ్ జగదీష్ కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఈడిగా నారాయణమ్మ,ఎరుకలి లక్ష్మన్న కుటుంబ సభ్యులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు బి. రాములు యాదవ్ చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు బి రాములు యాదవ్, సింగిల్ విండు డైరెక్టర్ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీరంగాపూర్ గ్రామ ఉపాధ్యక్షుడు రామరాజ్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మన్యం, రాముడు, గోవిందు, జానకి, మనోహర్, దశరథ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పర్యవేక్షించిన అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వేను సోమవారం తాహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ పర్యవేక్షించారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సర్వే పక్కాగా నిర్వహించాలని ఎన్యూమెరెటర్లకు సూచించారు, సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నిజాముద్దీన్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న నిజాముద్దీన్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్ సోమవారం నిజాముద్దీన్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయడంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ల పాత్ర కీలకమన్ని పిఆర్టియుటిఎస్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. రమేష్, బి. శ్రీనివాస్, కుర్మయ్య, మాధవి ,తిమ్మప్ప, మీనా కుమారి, సురేష్, సదానంద్ పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించాలి -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థుల శక్తి సామర్థ్యాలు, మేధాశక్తినిపెంపొందించేందుకు విద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విజిట్ రిపోర్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల విజిట్లు తక్కువ ఉండడటం, రిపోర్ట్ లు సమర్పించక పోవడానికి గల కారణాలను ఆమె అడిగారు. ప్రతినెలా నిర్వహించే విద్యాశాఖ సమావేశానికి సంబంధించిన పూర్తి నివేదికలను సిద్ధం చేసుకోవాలి ఆమె సూచించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారి సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ , వర్క్ బుక్ అలైన్మెంట్, జాలి ఫోనిక్ అమలు, న్యాస్ అంశాల గురించి విద్యాశాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, విద్యా సాగర్,ఎంఈఓ లు , హెచ్ఎంలు పాల్గొన్నారు

# రైతులకు తప్పని 'ధరణి' కష్టాలు..!

### - కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు....




**నారాయణపేట మేజర్ న్యూస్:** ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యల్లో చిక్కుకున్న రైతుల తిప్పలు నేటికీ తప్పడం లేదు. పొరపాట్లను సరిచేయాలని కోరుతూ.. రైతులు ప్రతి నిత్యం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధరణి పోర్టల్‌లో దొర్లిన తప్పులు రైతులకు తిప్పలు తెచ్చి పెడుతున్నాయి. అధికారులు, రెవెన్యూ సిబ్బంది చేసిన తప్పులకు రైతులు నానా తిప్పలు పడుతున్నారు. భూ వివాదాలను పరిష్కరించాల్సిన అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తునరని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చేసిన తప్పులకు, ధరణిలో జరిగిన పొరపాట్లు సరి చేయకపోవడంతో రైతులు కొట్టుకుంటున్నారు. ధరణిలో సరి చేయడానికి అవకాశం ఉన్న చిన్నపాటి పొరపాట్లను కూడా పరిష్కరించకుండా అధికారులు అమాయక రైతులను మోసం చేస్తున్నారని. సమస్య పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారని అంటున్నారు. రైతులకు సంబంధించిన ఎలాంటి భూ వివాదాలైనా, భూ వివరాల్లో తప్పులు దొర్లినా, సర్వే నెంబర్లు, విస్తీర్ణం నమోదులో పొరపాట్లు మొత్తం తహసీల్దార్ స్థాయిలోనే మండల స్థాయిలో పరిష్కారం అయ్యేవి. ధరణిలో సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష కారణాలతో దరఖాస్తులు పరిష్కారం కాకుండానే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని బాధితులు చెపుతున్నారు. అందుకు గల కారణాలు అధికారులు చెప్పడం లేదని బాధితులు వాపోతున్నారు. ఏండ్ల కొద్దీ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా తమ భూ సమస్య పరిష్కారం కావడం లేదని చెప్పే రైతులు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉన్నారు. ఒకరి భూమిని ఇంకొక రైతు పేరున నమోదు చేశారని ఈ విషయం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి కూడా బాధిత రైతులు తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని నిన్న కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన రైతుల భూమి దాదాపు 40 సంవత్సరాల కాలం నుండి తమ భూమి పట్ట పాస్ బుక్ లు 1బి రికార్డులలో పోనిషన్ లో ఉన్న దరణిలో మాత్రం భూమి లేదు అని అధికారులు చెబుతున్నారని వేరే వాళ్ళ భూమి సర్వే నెంబర్ కులం ఒకటి ఉంటే పాసు బుక్ లో ఇంకో కులం పేరు తనకు ఇచ్చారని సరి చేయాలని తాము దున్నుకుంటూ పంట పండించుకొనే భూమి తమకు కావాలని అడుగుతే కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని పొంతలేని సమాధానమే తప్ప పరిష్కారం లేదని అంటున్నారు.

## డబల్ బెడ్రూమ్ సమస్యలు పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కోరిన పీర్లగుట్ట డబల్ బెడ్రూమ్ బాధితులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట పైన ఉన్న డబుల్ బెడ్రూమ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన డబల్ బెడ్ రూమ్ బాధితులు గత సంవత్సరకాలం పైగా డబల్ బెడ్ రూమ్ గృహాలలో నివాసం ఉంటున్నాం. అప్పటి నుంచి మా సమస్యలను మున్సిపాలిటీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన మా సమస్యలు పరిష్కారం అవడం లేదు. కావున మా సమస్యలను మీ దృష్టికి తీసుకురావడం జరిగినది. మాపై దయవుంచి పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ నివాసితులకు నీటి సమస్య చాలా దారుణంగా మారినది. ప్రతిరోజు రావలసిన నీరు ఏ రోజు వస్తుందో ఏ రోజు రావట్లేదొ తెలియక నివాసితులు ఆ గమ్య గోచరంగా ఉన్నాము.బీసీ హాస్టల్ నుంచి పీర్లగుట్ట ఘాట్రోడ్ నందు మూల మలుపులలో వర్షాకాలంలో మట్టితో కురుకుపోయి వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురిఅవుతున్నారు. రాతి వేళలో ఘాట్ రోడ్లో విద్యుత్ దీపాలు లేక వాహనాల రాకపోకలకు, పాదాచారులకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇక్కడ నివాసితులకు విష కీటకాల నుండి ప్రమాదం పొంచి ఉంది. 8 బ్లాక్ నుండి 13 బ్లాక్ వరకు సిసి రోడ్ లేని కారణంగా మట్టి కొట్టుకుపోయి గోతులు ఏర్పడి ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. విద్యుత్ ట్రాన్స్ఫారం చుట్టూ ఫెన్సింగ్ లేక పిల్లలకి సమీప నివసితులకు ప్రమాదకరంగా ఉన్నది. డ్రై డే , ఫ్రైడే కార్యక్రమాలు మాకు నిర్వహించడం లేదు. పై విషయాలను మున్సిపల్ కమిషనర్, చైర్మెన్ కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. కావున మాపై దయవుంచి మా సమస్యలు పరిష్కరించి, మీరే మాకు న్యాయం చేయాలని డబల్ బెడ్రూమ్ బాధితులు వజ్రాల రమేష్, రఘు, చంద్రమౌళి, నరేష్, గిరి, తదితరులు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## దాడికి పాల్పడిన వారినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

### : ప్రధాన కార్యదర్శి ఎం డి రషీద్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ మిగతా అధికారులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టుమీది భానుప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి మరియు ఇతర అధికారులపై దాడిని పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం, వనపర్తి జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుపై గ్రామస్థుల అభిప్రాయ సేకరణకు అధికారుల బృందం తో జిల్లా కలెక్టర్ వెళ్లి ఫార్మా కంపెనీ ఏర్పాటుపై ప్రజల అభిప్రాయం తెలుసుకోడానికి వెళ్తే అధికారులపై ప్రజలు అనాగరికంగా రాళ్లు కర్రలతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని. గ్రామాలకు ఫార్మా కంపెనీ వద్దు అని సమావేశంలో అభిప్రాయం వ్యక్త పరచాలి ఒక వేల నష్టం అవుతుంది అని సభ అభిప్రాయ పడితే, సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. కానీ అధికారుల పై దాడులు చేయడం అలాగే వాహనాలను ద్వ%శీ%సం చేయడం అనాగరికమన్నారు అధికారులు ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పనిచేస్తారనీ అందరు కూడా ఈ దాడిని ముక్తకంఠంతో ఖండించాలను వారు కోరారు జిల్లా పాలన అధికారి మరియు ఇతర అధికారులపై పాశవికంగా దాడి చేసిన అందరిని గుర్తించి వారిపై చట్టపరిదిలో కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజాస్వామ్య స్వేచ్ఛా ముసుగులో ఇలా విచక్షణ జ్ఞానం కోల్పోయి ప్రజాభిప్రాయం తెలుసుకోవడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ మరియు అధికారులపై విచక్షణారహితంగా దాడి చేసిన అందరిపై తగిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో అధికారులపై ఇలాంటి దాడులు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు

## దరఖాస్తులకు సత్వరం పరిష్కారం చూపాలి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 38 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు లతో కలసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం దూర ప్రాంతాల నుండి నమ్మకంతో వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాల దర్శనం



**పాలమూరు మేజర్ న్యూస్ :** నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం నుండి కార్తీకమాసం వనభోజనాలు మరియు పుణ్య క్షేత్రల యాత్రకు కుటుంబ సమేతంగా బయలుదేరారు. జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, శ్రీరంగాపురం రంగనాథ స్వామి, కందురు రామలింగేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అలంపూర్ పుణ్య క్షేత్రంలో కార్తీకమాసం వనభోజనం చేసి ముగించుకొన్నారు. ఈ సందర్భంగా కృష్ణానది, తుంగభద్ర నదులలో కార్తీక దీపాలకు పూజలు నిర్వహించి దీపాలను వదిలారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు జె. రాజేశ్వరి, సనాతన ఉమాదేవి, సాయిజ్యోతి, అశ్వినిసింధు, జంపుల కుసుమ, సాయి ప్రశాంతి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు, నాయకులు ఎం రాములు, కర్వేన నర్సిములు, జంపుల వేణు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలల్లో సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. సోమవారం మండలంలోని చేగుంటలో కొనసాగుతున్న కుల గణన సర్వేను ఎంపీడీవో జానయ్య పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కుటుంబ సభ్యుల వివరాలతో పాటు అన్ని రకాల వివరాలు నమోదు చేసుకోవాలని ఎన్యుమరేటర్లకు పలు సూచనలు సలహాలు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానయ్య మాట్లాడుతూ ఒక్కొక్క ఇంటి దగ్గర కుటుంబ సభ్యుల ఉపాధి, ఆర్థిక, విద్య , కుల గణన తదితర అంశాలు పై వివరాలు సేకరణకు 40 నుంచి 50 నిమిషాలు సమయం పడుతుందన్నారు. 75 ప్రశ్నలతో సుమారు 50 నుంచి 60 ప్రశ్నలకు సమాధానాలు అందిస్తున్నట్లు తెలిపారు మండల వ్యాప్తంగా 16.4 శాతం సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య , మాజీ సర్పంచ్ శివప్ప, ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శి, ఆనంద్ పాల్గొన్నారు.

## దేవరకద్రలో గుర్తుతెలియని దొంగలు రెండు ఇళ్ళలో చోరీ





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** .దేవరకద్ర మండల కేంద్రంలోని ఈరోజు సోమవారం నాడు దేవరకద్ర గ్రామం లో గుర్తుతెలియని దొంగలు. టీచర్. మధుసూదన్ రెడ్డి. ఇంటి తాలం పగల గొట్టి రూ 1.50.000 లు మరియు నాగిరెడ్డి ఇంటి తాళాలు పగలగొట్టి 3తులాల బంగారు ఆభరణాలు దొంగిలించారు. అని దేవరకద్ర తెలిపారు. చోరీ జరిగిన ఈళ్ల స్థలలను పరిశీలించి దొంగలు ఎంతటి వారైనా సరే వెంటనే పట్టుకునటనని. వారు తెలిపారు. ముఖ్యంగా ప్రజలు. జాగ్రత్త గా ఉండాలని. ఇంటి చుట్టుపక్కల కలినిలో కొత్త వాళ్లు ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే సమాచారం వెంటనే ఇవ్వాలని వారు తెలియజేశారు..

# అభివృద్ధిని అడ్డుకోడమే బిఆర్ఎస్ నాయకుల ప్రధాన లక్ష్యం

### - మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో ఫార్మా కంపెనీ రైతులతో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకటరెడ్డి సోమవారం లాగచెర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గ్రామ రైతుల ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు, గ్రామ సభ అనంతరం కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు జిల్లా కలెక్టర్ నీ వెంకట్ రెడ్డిని మీరు మా గ్రామాన్ని సందర్శించాలని కోరారు, వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి నీ ముందస్తు ప్లాన్ ప్రకారం బిఆర్ఎస్ నాయకులు దాడి కి పాల్పడి విచక్షణ రహితంగా డెవలప్మెంట్ అధికారిపై దాడి చేయడం జరిగింది, ఈ సంఘటనపై మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేవలం కొడంగల్ లో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ నాయకులు ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నారని వారు బిఆర్ఎస్ నాయకులు మీద విరుచుక పడ్డారు, ఫార్మా కంపెనీ పెడితే రైతులకు రైతు కుటుంబాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మండల కాంగ్రెస్ నాయకుడు, విరేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్, నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ భీములు, జంగం బాబు, జనార్ధన్, మల్లికార్జున్, నర్సింలు, వెంకట్రాములు ఉషన్ తది తరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నేతలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్, మండల పరిధిలోని వెంకటాపూర్, జానంపేట గ్రామాలలో రైతు పండించిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్,పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల సింగిల్ విండ్ చైర్మన్ బి. జగన్నాథం నాయుడు, మాజీ చైర్మన్ ఆనంద్, శ్రీరంగాపూర్ మండల మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు , మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాజేష్, శ్రీరంగాపూర్ గ్రామం ఉపాధ్యక్షులు రామరాజు,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,శ్రీరంగాపూర్ మండలసోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి రమేష్, కురుమన్న, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీరంగాపురం మండల నాయకులు గ్రామ ప్రజలు,పి ఏ సి ఎ సిబ్బంది, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు జానంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు సంఘాల,రైతులు, హమాలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి నైతిక విలువలతో కూడిన విద్య అవసరం- ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బాపు బాటలో - సత్యశోదక్ పాదయాత్ర వందరోజుల లో భాగంగా సోమవారం 41 వ రోజు పాలమూరు యూనివర్సిటీ కి చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ కు ఉపకులపతి శ్రీనివాస్ , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే ప్రవీణ , అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గాంధీ మహాత్ముని మార్గము అనుసరణీయమని, నేటి తరానికి నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని, ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం వలన యువతలో మానవీయ విలువలు అడుగంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్ర చేస్తున్న డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, యువత గాంధీ మార్గంలో నడవాలని, తనను తాను తెలుసుకోవడమే గాంధీ తత్వమని, గాంధీజీ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, అల్లంపూరు జోగులాంబ ఆశీస్సులతో పాదయాత్ర మొదలు పెట్టానని, పాదయాత్ర సందర్భంగా వేలాదిమంది విద్యార్థులతో మాట్లాడి, గాంధీజీ బోధనలను భవిష్యత్తు తరాలకు అందించాలనుకుంటున్నానని, గాంధీజీ అహింసా వాదే కాదు గొప్ప సహనశీలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే ప్రవీణ, భూదాన్ సుబ్బారావు, ప్రొఫెసర్ ప్రసాద్, సంపత్ రెడ్డి,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ చిన్నా దేవి డాక్టర్ ఈశ్వర్,డాక్టర్ గాలన్న, అధ్యాపకులు డాక్టర్ సైలాస్ డాక్టర్ రవికాంత్ డా ప్రభాకర్ రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మాదాసి మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వద్దు

### - దళిత సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో సోమవారం రోజు మాదాసి మాదారి కురువల పేరుతో ఎస్సీ సర్టిఫికెట్లను పొందుటకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు నర్వ మండల తాసిల్దార్ కి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసి ధర్నా నిర్వహించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పుడు చెప్పట్టిన కులగణన లో ఎవరైనా కులం ను తప్పుగా రాయిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ని, ఎమ్మార్వో ను కోరారు. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాదాసి కురువ, మదారి కురుమలు లేరని తెలిపారు. కావున ప్రస్తుత సర్వేలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదాసి కురువ మదారి కురువ లను ఎస్సీ జాబితాలో ఎక్కడా నమోదు చేయవద్దని మండల తాసిల్దార్ కి,మరియు మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో కి,నర్వ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సైకి, మండల మాదిగ సంఘాల నుండి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శరణప్ప,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుడిసె వెంకటయ్య, మండల టీఆర్ఎస్ నాయకులు శివకుమార్,యాంకి గ్రామ కాంగ్రెస్ నాయకులు రాము, లంకల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డన్న, గోపాల్, రాజ్ కుమార్,శ్రీను,డి.ఎస్.పి నాయకులు సీపూర్ ఈశ్వర్,పి సురేష్,నర్వ దండు రామాంజనేయులు, నరేందర్,తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే సోమవారం అమరచింత మండలంలోని మస్తీపూర్, కిష్టం పల్లి, నందిమల్ల గ్రామాలలో విస్తృతంగా జరుగుతున్నదని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఆయా గ్రామాలకు నియమించిన ఎన్యుమారేటర్స్ ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తెలుసుకొని నమోదు చేసుకొనిచున్నారని శ్రీనివాసులు తెలిపారు. సమగ్ర ఇంటింటి సమగ్ర సర్వేకు వస్తున్నఎన్యుమాటర్స్ కు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. బాధ్యతతో ప్రజల్ని సమన్వయ పరుస్తూ సమగ్ర సర్వేను సక్రమంగా చేయాలని ఎన్యుమరేట్స్ కు ఎంపీడీవో శ్రీనివాసులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలఎన్యుమారేటర్స్ పాల్గొన్నారు.

## నేడు పట్టుబడిన వాహనాల వేలం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వివిధ కేసులలో పట్టుబడిన నాలుగు వాహనాలు నారాయణపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు ఒక ఆటో మూడు ద్విచక్ర వాహనాలకు గాను నేడు ఉదయం 11 గంటలకు వేలం వేయినట్లు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆసక్తి గల వారు నేడు నారాయణ పేట నందు హాజరు కావాలని ధరవత్తు ద్విచక్ర వాహనాలకు 2000 రూ, గాను త్రిచక్ర వాహనంకు 5000 రూ. లతో వేలంలో పాల్గొనాలని అన్నారు.

## చదువుతోపాటు ఆటలు ముఖ్యమే : ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని ఆటలతో మానసిక ఉల్లాసన పెంపొందుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు మండల పరిధిలోని బుద్ధారం గండి గురుకుల పాఠశాలలో పదవ జోనల్ ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని ఆటల్లో రాణించి దేశానికి బంగారు పథకాలు సాధించి పుట్టిన ఊరుకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచా రని పెంచిన చార్జీలు ఈ నెల నుంచి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు ఈ పాఠశాలకు ఇంకో ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా వచ్చేటట్లు కృషి చేస్తారని చెప్పారు అంతకుముందుకు ప్రిన్సిపాల్ ఆరోగ్యం మాట్లాడుతూ ఈ పాఠశాలకు పునాది రాయి 2014వ సంవత్సరంలో వేసింది చిన్నారెడ్డి అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి నాయకులు శేఖర్ సుధాకర్ రావు ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి గోపాల్పేట టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సదరు కార్యక్రమానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



**కోస్గి మేజర్ న్యూస్:** యాదవ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించే సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యాదవ సంఘం నాయకులు ఆహ్వాన పత్రం అందించారు.సోమవారం హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కలిసి కోస్గిలో జరిగే సదరు ఉత్సవాలకు రావాల్సిందిగా ఆయనను కోరారు. బుధవారం నాడు జరిగే సదర్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ని సైతం ఆయన నివాసంలో కలిసి సదరు ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.ఈ సందర్బంగా యాదవ సంఘం నాయకుకు పిరం పల్లి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొప్పాలి వెంకటేష్ యాదవ్, ఉన్ని సహకార సంఘం మాజీ అధ్యక్షులు హనుమంతు, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గొల్ల నర్సిములు యాదవ్, కోస్గి గొర్రెల కాపరులు సంఘం అధ్యక్షులు గుర్రం హనుమంతు యాదవ్, బల్ల మహిపాల్ యాదవ్, పోతిరెడ్డిపల్లి శ్రీనివాస్ యాదవ్ తదితరులు వున్నారు.

## పదోతరగతి పరీక్ష రుసుమును నిర్ణీత గడువులోగా చెల్లింపులు జరపాలి - డిఇఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వెల్లడించిన వివరాలప్రకారం పరీక్షల రుసుము చెల్లింపుల విషయంలో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారని ఆయన తెలిపారు. రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారని, రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఆయా తేదీలను తెలియపరచి, అపరాధ రుసుము లేకుండా ఈనెల 18వ తేదీలోగా పరీక్షల రుసుము చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలని, వెంటనే పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు పరిచి, జిల్లా పరీక్షల విభాగానికి అందజేయాలని డిఇఓ గోవిందరాజులు తెలిపారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాల 10వ జోనల్ క్రీడలు ప్రారంభం

### - క్రీడలు చదువులో అంతర్భాగం - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**లింగాల,మేజర్ న్యూస్:** క్రీడలు చదువులో అంతర్భాగమని, విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకుని ప్రణాళికా బద్ధంగా చదువుకుంటూ క్రీడలలో కూడా రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదానంలో గురుకులాల 10వ జోనల్ స్థాయి బాలుర విభాగంలో క్రీడలను ప్రారంభించారు. అండర్ -14, అండర్ -17, అండర్ -19 స్థాయిలో వాలీబాల్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్ విభాగాలలో నిర్వహిస్తున్న పోటీలకు ఏడవ జోనల్ పరిధిలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల,వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలలోని 13 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుండి సుమారు 1105ల మంది విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వచ్చారు. ఆయా పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ప్రదర్శించిన గౌరవ వందనాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తదితరులు స్వీకరించారు. పతాకావిష్కరణ కార్యక్రమం అనంతరం ఒలంపిక్ కాగడ ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశనుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబర్చి చదువుతో పాటు క్రీడలను సమదృష్టితో చూడాలన్నారు. శారీరక ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడల వల్ల ఏకాగ్రత పెరిగి లక్ష్యసాధనకు మార్గం సుగమ మవుతుందని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో పటిష్టాత్మకంగా జోనల్ పోటీలను నిర్వహించడం వల్ల ఈ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. క్రీడల వల్ల విద్యార్థులలో పోటీతత్వం, చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు సమిష్టి కృషి నాయకత్వ లక్షణాలు అలవరుతాయని అన్నారు. విద్యార్థి దశలోనే శ్రమించే తత్వం, పట్టుదల పెంపొందించుకుని చదువు, క్రీడలలో రాణించాలని అన్నారు. గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి,జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్,పిడి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిడి ఆదిబాబు,స్థానిక పిఈటి నారాయణ, ఎంపీడీవో ఆంజనేయులు ,తాసిల్దార్ పాండు ,మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిర, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, పథకం కింద లబ్ధిదారులకు నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్ హాల్లో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తించి ప్రభుత్వం ఆధ్వర్యంలో చెక్కులు మంజూరు అయ్యేలా చూడడం జరుగుతుందన్నారు. కొందరు ఓర్వక కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయంలో రాజకీయం చేస్తున్నారని చెప్పడం సమంజసం కాదన్నారు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పేట ఓ బి సి జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మాధవరెడ్డి, ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు బెలగొంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే హరీష్ కుమార్, కురువ గోవర్ధన్, వర్కూరి నాగరాజు ఆనంద్ కుమార్ సీమ శివకుమార్ రామకృష్ణారెడ్డి రామకృష్ణ, సీమ కమల్ ట్రైజన్ రాఘవేంద్ర, సత్యన్నా పెంట మీద రాఘవేంద్ర, మల్లేష్, మొగులయ్య ,గొల్ల ఆంజనేయులు, అంజిల్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి రఘుపతి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కృష్ణయ్య సుదర్శన్ రెడ్డి సద్దాం, అన్వర్, వడ్డే గురువయ్య, గొల్ల రాజు, మంగలి రఘు ,తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరులో ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ పలు బేకరీలు హోటల్లో పరిశీలన



**మద్దూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని బేకరీలలో హోటల్లో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ సోమవారం రోజు పరిశీలించారు వివిధ రకాల కూల్డ్రింక్స్ బేకరీ వస్తువులు ఎక్స్పైరీ డేట్ అయినవి గాని ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన తినే పదార్థాలను ఫ్రీజ్ లో ఉంచుకోరాదని ఆమె బేకరీ యజమానులకు హోటలు యజమానులకు తెలియజేశారు, అలా ఉంచి నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, కొన్ని తినే బండారాలను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపిస్తామని అమే తెలియ జేశారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని కూడా వదిలిపెట్టదు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా పకడ్బందీగా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నుండి తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమగ్ర కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం 5.30 లోపు స్ప్రెడ్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే నిర్ణీత గడువులో పూర్తి చేయాల్సి ఉంటుందని అందువల్ల ఎవరైనా ఎన్యుమరేటర్ ఒక రోజు రాని పక్షంలో అతని స్థానంలో రిజర్వులో ఉన్న ఎన్యుమరేటర్‌ను పంపించి సర్వే చేయించాలని ఆదేశించారు. కుటుంబ వివరాలు పూర్తి చేసిన ఫారం ఎవరి చేతికి ఇవ్వరాదని, ఫోటో తీసుకోవడం, లేదా కిరాక్స్ తీసుకోవడం వంటివి చేయరాదని వాటిని చాల జాగ్రత్తగా ఎంపీడీఓ కస్టడీలో ఉంచాల్సి ఉంటుందని ఆదేశించారు. ఎవరైనా ఎన్యుమరేటర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. వనపర్తి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్దేశించిన సమయానికి విజయవంతంగా ప్రారంభించినందుకుఅధికారులను కలక్టర్ అభినందించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సి.ఈ.ఓ యాదయ్య, మండల ప్రత్యేకఅధికారులు,తహశీల్దార్లు,ఎంపీడీఓలు,ఎంపీఒలువి.సి.లో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757